బతుకమ్మ

8 ఏప్రిల్ 2026 బుధవారం

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్న ఆరోపణలు








నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పు వచ్చినప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై ఇప్పటికీ స్పందించకపోవడం గమనార్హమని వారు పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. 2004లో అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని వారు ఆరోపించారు. 2023 ఎన్నికల సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వంద రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభు త్వం, రెండున్నర సంవత్సరాలు గడిచినా వాటిని విడుదల చేయక పోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని విమర్శించారు. విద్యారంగానికి తగిన నిధులు కేటాయించక పోవడమే కాకుండా, ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నా రు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ, ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, వారి యాజమాన్యాలకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వారం రోజుల్లో విడుదల చేయక పోతే ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లను అరికట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ నాయకుడు సుధాకర్, జిల్లా అధ్యక్షుడు సుభోద్, కార్యదర్శి రఘురాం, కోశాధికారి అనూష, సహాయ కార్యదర్శి కుశాల్, సభ్యులు కిషోర్, టోకు, గణేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## గత పాలకులు 15 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అన్ని విధాల దోచేశారు

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

బిచ్కుంద, బతుకమ్మ :కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సి పాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 15 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని పాలించిన వ్యక్తి మండలానికి ఒకరు చొప్పున తమ ఏజెంట్లను నిర్వహిం చుకుని జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా దోచేసారని ఆయన దుయ్యబట్టారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు రోడ్ల నిర్మాణంలో భాగంగా మద్దెల చెరువు గ్రామం నుండి ఫతేపూర్ గ్రామం వరకు, ఎస్ ఎన్ డి టి నుండి మహారాష్ట్ర వరకు, పిట్లం మండలం నుండి కంగ్టి మండలం వరకు రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరయ్యాయని అలాగే నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు 199కిలోమీటర్ల ఇంటర్నల్ రోడ్లు మంజూరయ్యా యని ఆయన తెలియజేశారు. రైతుల సంక్షేమం కొరకే మొదటి నుంచి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు 8 ఎలక్ట్రిక్ సబ్స్టేషన్లను మంజూరు చేసామని త్వరలోనే వాటి నిర్మాణాలు ప్రారంభమవుతున్నా యని పత్రికాముఖంగా తెలియ జేశారు. స్పోర్ట్స్ స్కూల్ కొరకు మమ్మాబాద్ లో స్థల పరిశీలన, వంద పడకల హాస్పిటల్ కొరకు స్థల పరిశీలన తాగునీటి సమస్య కొరకు శాశ్వత పరిష్కారం దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నామని వీలైనంత త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్




సభ్యులు విట్టల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్ గంగాధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగ్నాథ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంజీరా పండ్లు తింటే ఆ సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తుంది తెలుసా..?

ప్రకృతి ప్రసాదాలైన పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఏ పండు ప్రత్యేకత దానిదే. దేని ప్రయోజనాలు దానివే. అదేవిధంగా అంజీర పండ్ల (ూఅయివవతీఝ టతీబఓం) ప్రత్యేకత అంజీర పండ్లకే ఉన్నది. అంజీర పండ్లు లేదా అత్తి పండ్లను ప్రతిరోజూ తినడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎండిన అత్తి పండ్లను నానబెట్టి తినాలని వైద్యులు సిఫారసు చేస్తున్నారు. ఇలా తినడంవల్ల రక్తం ఉత్పత్తి పెరిగి, బలహీనత తొలగిపోతుందని చెబుతున్నారు. అంజీరా పండ్లతో ఇంకా ఎలాంటి లాభాలు ఉన్నాయో తెలుసుకుందాం..

మలబద్ధకం సమస్యతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్య తగ్గాలంటే రోజూ నానబెట్టిన అత్తిపండ్లను తినాలి. అత్తి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌లా పనిచేస్తుంది. రోజూ అంజీరా తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మల విసర్జన సులభమవుతుంది.

అంజీర పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్‌లు సి, ఇ, ఎ కూడా దీనిలో ఉన్నాయి. అందేరూ అంజీర పండ్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.

ఎముకలను పరిపుష్టం చేయడానికి కూడా అంజీర పండ్లు తోడ్పడుతాయి. నానబెట్టిన అత్తిపండ్లలో క్యాల్షియం, ఫాస్పరస్ ఎక్కువగా ఉండటంవల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.

నానబెట్టిన అత్తి పండ్లను తినడంవల్ల శరీరంలో ఆక్సిడేషన్ ఒత్తిడి తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు వీటిని కొద్ది మొత్తంలో తినవచ్చు. వీటివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయి. అయితే వీటిలో ఉండే తీపి కారణంగా చాలామంది డయాబెటిస్ రోగులు వీటిని తినేందుకు భయపడతారు. కానీ రోజుకు ఒకట్రెండు తినడంవల్ల ఎలాంటి సమస్యా ఉండదని నిపుణులు చెబుతున్నారు.

స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉన్నవారు ప్రతిరోజు పాలలో నానబెట్టిన అంజీర పండ్లను తినడంవల్ల మేలు జరుగుతుంది. ఇలా చేయడంవల్ల వారిలో స్పెర్మ్ కౌంట్ పెరుగుతుంది. కాబట్టి స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటంవల్ల సంతానలేమి సమస్యతో బాధపడుతున్న వారికి ఇది చక్కటి పరిష్కారంగా చెప్పవచ్చు.

సాధారణంగా చిన్న పిల్లలు, మహిళలు ఎక్కువగా రక్తహీనత సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు ప్రతిరోజు అంజీర పండ్లను తినడంవల్ల ప్రయోజనం ఉంటుంది. రక్తం ఉత్పత్తి పెరిగి రక్తహీనత సమస్య తగ్గుతుంది.



మహిళలు రుతుస్రావానికి ముందు, హార్మోన్‌ల మార్పుల సమయంలో అత్తిపండ్లను తినడం మంచిది. అదేవిధంగా మెనోపాజ్ దశలో అత్తిపండ్లు తినడంవల్ల అనేక రుతు సంబంధ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కాబట్టి మెనోపాజ్ దశకు దగ్గరలో ఉన్నవాళ్లు అంజీర పండ్లను తినడం అలవాటు చేసుకోవాలి.

# ప్రతి ఒక్కరి కృషితోనే కళాశాల అభివృద్ధి




మోర్తాడ్, బతుకమ్మ :కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాటుపడుతూ కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న అన్నారు. నూతన మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన లోకల్ డెలిగేట్ పేరెంట్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గత 13 సంవత్సరాలుగా కళాశాల అభివృద్ధికి పెద్దన్న చేస్తున్న కృషిని కొనియాడారు. కళాశాల పూర్వ విద్యార్థి చాగరాల గ్రామానికి చెందినటువంటి మంగరపు వినోద్ కుమార్ అటానమస్ రిజిస్ట్రేషన్ రూ. 60,000 మంచి వార్డ్ నెంబర్ టక్కుర్ కిషన్ ప్యూరిఫై కోసం రూ. 57,000 గతంలో ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతరం శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. అందరి సూచనలు సలహాలు తీసుకొని కళాశాల అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి, సీనియర్ అధ్యాపకులు రాజయ్య, రవీందర్, సర్పంచ్ అశోక్, రిటైర్డ్ ఆర్టీసీ మేనేజర్ బుచ్చన్న, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఏర్గట్లలో పశు సంవర్తక శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటూ నివారణ టీకాలు



ఏర్గట్ల, బతుకమ్మ :మండల కేంద్రంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, మండల పశు వైద్య అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎల్‌వీఎపి పి నరేందర్, మధుకర్, స్వప్న, గోపాలమిత్ర భూమారెడ్డి, రేండ్ల రవి, దేవుడు నరసయ్య, దొబ్బల అశోక్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సహకారంతో బాధితునికి ఎల్ఓసి అందజేత



ఏర్గట్ల, బతుకమ్మ :బట్టపూర్ గ్రామానికి చెందిన బుక నరేష్ మూత్ర పిండాల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చేరారు. ఈ విషయం తెలిసిన వెంటనే భట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు అతని ఆరోగ్య పరిస్థితిని, ఆర్థిక పరిస్థితిని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడం తో వెంటనే బట్టపూర్ గ్రామ వాస్తవ్యుడైన బుక నరేష్ కు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ మం జూరు పత్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలే శ్రీని వాస్, సయ్యద్ రఫీ, గోలి కైలాస్, హైదరాబాద్ వెళ్లి కిడ్నీ బాధితుడైన బుక నరేష్ కు అందజేయడం తో అతని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.